జ్యేష్ఠమాసం ఎండ తీవ్రంగా ఉంది. రోడ్డుకి ఇరువైపులా ఉన్న పొలాల్లో పనిచేసే కూలీలు తమ చెమటతో నేలతల్లిని తడపటానికి శ్రమ పడుతున్నారు. ఉండి ఉండి సన్నగా వడగాలి కొడుతోంది. ఆలోచనల్లో మునిగిపోయి ఉన్న వాసంతీదేవి కారు సడన్‌బ్రేక్ పడటంతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

"ఏమైంది?" అన్నట్లుగా డ్రైవింగ్ సీట్లో కూర్చున్న కొడుకు కుమార్ వైపు చూసింది.

డోర్ తెరిచి క్రిందికి దిగిన కుమార్ బోనెట్ పైకెత్తి చూశాడు. కారు కండిషనంతా బాగానే ఉంది, ఇంజనులోనే ఏదో ట్రబులున్నట్లు తోచింది. అదేమాట తల్లితో చెప్పాడు.

కొడుకు అలా చెప్పగానే వాసంతీదేవికి చిరాకు వేసింది. పల్లెటూరి ప్రయాణం అంటే ఇలాంటి అవాంతరాలు జరగవచ్చని ముందుగానే ఊహించి కారు చెక్ చేయించి ఆ తరువాతనే బయలుదేరటం జరిగింది. కానీ ఎటూ కాని చోట కారు ఆగిపోవటంతో ఏం చేయాలో తెలియక అయోమయంలో పడిందామె. అనాలోచితంగానే తనూ కారుదిగి చుట్టు పక్కల ఎవరైనా కనిపించకపోతారా అని చూడసాగింది.

పచ్చని శరీరచ్ఛాయతో, పట్టుచీరతో, కళ్ళకు అందమైన గాగుల్స్‌తో హుందాగా ఉన్న ఆమె రూపం చూసేవారికి ఆమె కొన్ని లక్షల ఆస్తికి యజమానురాలని తేలిగ్గా తెలుస్తుంది. వెంట డ్రైవర్ని తెచ్చుకోనందుకు తన మీద తనకే చెప్ప లేనంత కోపం కూడా వచ్చేసింది ఆమెకు. ఈ పల్లెటూళ్ళో ఏ మెకానిక్ మాత్రం దొరుకుతాడు అనుకుంది ఆమె.

దూరంనుంచి ఎవరో గొడుగు పట్టుకుని అటే రావటంతో మనసు కాస్త కుదుట పడ్డట్లయింది. అంతలోనే ఆ వ్యక్తి దగ్గరగా వచ్చాడు.

తమ పరిస్థితి అంతా వివరించి, కారు బాగు చెయ్యటానికి మెకానిక్ కావాలనీ, డబ్బు ఎంత ఖర్చయినా ఫర్వాలేదనీ చెప్పింది.

ఆ వ్యక్తి అలాగేననీ, మరో పావుగంటలో టౌన్ వైపు వెళ్ళే బస్ వస్తుందనీ, దాంట్లో వెళ్ళి మెకానిక్‌ని తీసుకురావచ్చని చెప్పాడు. అతని మాటలు వినగానే తల్లీ కొడుకుల మనసులు కొంత వరకూ తేలికపడ్డాయి.

కుమార్ మెకానిక్ కోసం వెడితే అంతవరకూ



# ఇది శాపమా?

- మాడుగుల దుర్గావళి

తను ఒంటరిగా, ఎండలో ఆరోడ్డుమీద...అమ్మో.... ఎన్నో క్లిష్టమైన సమస్యల్ని అతి తేలిగ్గా పరిష్కరించే వాసంతీదేవి మనసు ఒక్కక్షణం పాటు జల్లుమంది. దానికి కారణం జనసంచారం లేని ఆ వాతావరణమే.

చుట్టూ పరికించి చూసి 'ఈ ఊరు,' అంది అనుమానంగా.

"మరో రెండు ఫర్లాంగులు ముందుకు నడిస్తే అన్నీ ఇళ్ళేకదుటండి. ఈ రామాపురం వెయ్యిళ్ళ గడప," అన్నాడు అతను తమ ఊరిని గురించి గొప్పగా చెబుతూ.

రామాపురం పేరు వినగానే చటుక్కున వాసంతీదేవి స్మృతి పథంలో తన చిన్ననాటి నేస్తం కమల మెదిలింది. 'అవును ఎంతకాలం అయిందీ దాన్ని చూసి ఒక్కసారి చూడాలి. తన ప్రాణస్నేహితురాలు కమల మెట్టిన ఊరు ఈ రామాపురం కమల ఎలా ఉందో. నన్ను చూస్తే ఎంత ఆశ్చర్యపోతుందో' అనుకుంది ఆమె.

కమల భర్తపేరు చెప్పగానే వాళ్ళిల్లు అక్కడికి దగ్గరే అని అతను చెప్పటంతో కొడుకు మెకానిక్‌ని తీసుకొచ్చి కారు బాగుచేయించేలోపల ఒక్కసారి కమలను చూసి రావాలి అనుకుంది. అదేమాట కొడుకుతో చెప్పింది. తెలియనిచోటుకి తల్లి అలా వెళ్ళటం కుమార్‌కి బొత్తిగా ఇష్టంలేదు, కానీ అయిష్టంగానే అంగీకరించాడు. ఒకటికి పదిసార్లు తల్లికి జాగ్రత్తలు చెప్పాడు.

తనగురించి ఏమీ భయపడద్దని, ముందుకారు రిపేరు సంగతి చూడమని కుమార్‌కి చెప్పి, గొడుగుతో వచ్చిన వ్యక్తి వెంట బైలుదేరింది వాసంతీదేవి.

వాసంతీతోపాటు నడుస్తున్న వ్యక్తి, కమలమ్మ గారి భర్త ఆయిన వకీలుగారు పోయి పదేళ్ళయిందనీ, కమలమ్మ మామగారయిన కరణంగారు కూడా పోయారనీ, ఆ ఇంటిని గురించి ఏదో చెబుతూనే ఉన్నారు.

ఆ మాటలు ఒకటి రెండు వాసంతీదేవి చెవుల్లో పడుతున్నా ఆమె ఆలోచనలు అన్నీ కమలను గురించే.

తనకంటే ముందుగానే పెళ్ళయిన కమలను తను ఆఖరిసారిగా చూడటం ఆమె పెళ్ళిలోనే. మళ్ళీ ఇద్దరూ కల్సుకోనేలేదు. ఇన్నాళ్ళకి మళ్ళీ కల్సుకోవాలని ఉందేమో. విచిత్రం కాకపోతే ఫాక్టరీ సైటు కొందామని బయలుదేరి, అది చూసి అడ్వాన్స్ ఇచ్చి వస్తుంటే కారు చెడిపోవటం, అదీ కమలావాళ్ళ ఊరిదగ్గరే కావటం ఎంత ఆశ్చర్యం! తనని చూడగానే ఏమంటుందో! భర్తపోయాక ఆమె ఎలా ఉందో?

ఆలోచనల్లో మునిగి ఉన్న వాసంతీదేవి "అదే వకీలుగారి ఇల్లు," అన్న గొడుగు వ్యక్తి వైపు కృతజ్ఞతగా చూసింది. నమస్కరించి వెళ్ళిపోయాడావ్యక్తి.

ఎదురుగా ఉన్న పెంకుటింటిని చూడగానే ఎప్పుడు చిన్ననాటి నేస్తం కమలని చూస్తానా అని ఆత్రంగా లోపలికి నడవబోయింది. ఎందుకైనా మంచిదని గడపముందే నిలబడి "కమలా," అని పిలిచింది.

"దిక్కుమాలిన పీడ ఉంటే ఉన్నట్లూ కాదు, పోతే పోయినట్లూ కాదు. రెండు పూటలా తిండికేం లోటులేదు. ఈ పీడ నాకు ఎప్పటికి వదిలేనో, చాకిరీ చెయ్యలేక ఛస్తున్నాను," అనే మాటలు లోపల్నుంచి కటువుగా వినిపించాయి.

"కమలా" మరోసారి పిలిచింది వాసంతీదేవి.

"ఎవరూ?" అంటూ అరుపులాంటి కేకతో బయటకు వచ్చింది ముప్పైఐదేళ్ళ యువతి.

"కమల ఇంట్లో ఉందా?" అని అడిగింది వాసంతీదేవి కొంచెం భయంగానే.

"ఏ కమలా?" అంది విసురుగా ఆ యువతి.

"అదేనమ్మా వకీలు మూర్తిగారి భార్య కమల."

"ఆ ముసలావిడ కోసమేనా? ఆవిడ మా వారికి తల్లి, అదిగో ఆ మంచంలో ఉందిగా? ఇంతకీ మీరెవరు?" అంది ఈసడింపుగా.

"నేను కమల చిన్ననాటి స్నేహితురాలిని!" అన్నది వాసంతీదేవి.

"సరిసరి ఆవిడగారికి ఈపాటి స్నేహితులు కూడాను," అని మూతి మూడు వంకరులు తిప్పి లోపలికి వెళ్ళింది కమల కోడలు రమాదేవి.

ఆ మాట తీరుకి తెల్లబోయింది వాసంతీదేవి.

'అవునూ, కమల ఆ బయట మంచంలో పడుకోవడం ఏమిటి?' అనుకుంటూ వరండా చివరకు నడిచింది.

కుక్కి మంచంలో, వెలిసి మాసిపోయి రంగు తెలియని జీర్ణావస్థలో ఉన్న చీరతో, తైలసంస్కారం ఎరగని జుట్టుతో, గుర్తుపట్టడానికి వీలుకాకుండా, చిక్కిశల్యమైన దేహంతో, అస్థిపంజరంలాంటి జీవి అందులో ఉన్నట్టు కదలికలవల్ల తెలుస్తోంది. ఆ ఆకారంలో తన స్నేహితురాలు కమల పోలికలు వెతుక్కోటానికి ఐదు నిముషాలు పట్టింది వాసంతీదేవికి.

పక్కనే మంచం కోడు మీద కూర్చుంటూ, "కమలా" అని ఆప్యాయంగా మీద చెయ్యివేసి పిలిచింది రుద్ధమైన కంఠంతో.



లాలనా-పాలనా

పిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా పెరిగి పెద్దవారు కావడానికి తక్కిన సదుపాయాలతో బాటు వారిని అడపాదడపా దగ్గరకు చేర దీయడం, ముద్దాడడం, ఆడించడం మొద లయినవి ఎంతో అవసరమని వైద్య శాస్త్ర వేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ విధ మైన శారీరక స్పర్శ చాలినంతగా వుండక పోతే పిల్లలు మానసికంగా దెబ్బతినే అవ కాశమూ వారు పెద్దవారయితే మాటి మాటికి దౌర్జన్యాన్ని ప్రకటించే అవకాశమూ వున్నాయట!

ఆమెకి వినపడిన సూచనలేం కనపడలేదు. మరొకసారి 'కమలా' అని పిలిచింది చెవి దగ్గరగా.

"ఎవరూ?" అంది కష్టంగా నూతిలోంచి మాట్లాడినట్లు కమల.

"నేనూ నీ ప్రాణస్నేహితురాల్ని వాసంతిని కమలా! నిన్ను చూడాలని వచ్చాను. ఇదేమిటి ఇలా అయిపోయావు. ఎలా ఉండేదానివి కమలా. నిన్ను మొదట గుర్తించలేకపోయాను," అంది వచ్చే కన్నీటిని ఆపుకుంటూ.

"ఇదంతా నా కర్మ. ఆయన పోయారు. అప్పటినుంచీ నా బ్రతుకిలా అయిపోయింది," అని వాసంతీదేవి శరీరాన్ని ప్రేమగా తడమసాగింది కమల.

కమల స్వరం అతి తక్కువగా మాట పెగుల్చుకున్నట్లు వస్తోంది. మాట వినపడక పోవడమే కాకుండా చూపు కూడా కన్పించడం లేదని గ్రహించటానికి ఎక్కువసేపు పట్టలేదు వాసంతికి. కమల స్వరపేటిక బాగా దెబ్బతింది కాబోలు, అందుకే నాలుగు మాటలు కూడా మాట్లాడలేక పోతోంది, అనుకుంది వాసంతీదేవి.

'లంకంత కొంప ఉండి కూడా ముష్టిదానిలా ఇలా వరండాలో పడేసి లాలనా పాలనా చూడక పోవటం ఎంత అన్యాయం! ముద్దబంతిలా ఎప్పుడూ నవ్వుతూ ఉండే కమల రెక్కమందారంలా వడలి పోయి ఉంది. కమల పరిస్థితి చూస్తుంటే ఆమెకు అంతరాంతరాల్లో దుఃఖం పొంగుకు వస్తోంది. ఆప్యాయంగా ఎన్నో కబుర్లు చెప్పుకుందామని ఆనందంగా వచ్చిన తాను చూడాలనుకున్నది ఇదేనా? రామాపురం పేరు వినగానే ఆమె ముఖంలో వీచిన ఆనంద వీచికలు మచ్చుకయినా లేవిపుడు. ఆప్యాయంగా నాలుగు మాటలు మాట్లాడినా వినే శక్తి కమలకి లేదు. తన కష్టాలు చెప్పుకునేందుకు ఆమెకు మాటలు కూడా తక్కువ చేసినట్టున్నాడు దేవుడు' అనుకుంది వాసంతీదేవి.

మరి రెండు మాటలు అతికష్టం మీద మాట్లాడిన కమలకి ఆయాసం ముంచుకు వచ్చి ఊపిరి తిప్పుకోలేనంత దగ్గు వచ్చింది.

అక్కడే ఆడుకుంటున్న పిల్లవాణ్ణి కాసిని మంచినీళ్ళు తెమ్మంది వాసంతీదేవి.

మరో ఐదునిముషాల తర్వాత కోడలు రమాదేవి సణుక్కుంటూ కిలుంపట్టిన ఇత్తడి గ్లాసుతో నీళ్ళు తెచ్చి తక్కున కింద పెట్టింది. ఆ అదురు పాటుకి గ్లాసులో సగంనీళ్ళు మిగిలాయి.

"అమ్మాయి, కాస్త ఆ మంచం లోపల వేయరాదూ బయట వడగాలి చాలా ఎక్కువగా వున్నట్టుంది!"

"ఆ ఆవిడగారు కొంపలో వుంటే ఇక మేం వీధిలో బతకాల్సిందే?" అయినా ఇన్నేళ్ళు అలా వుండగా లేంది ఇవాళ కొత్తా? మీకు నామీద ఇంకా ఏం చెప్పింది" అన్నది తీవ్రంగా చూస్తూ.

"ఏం చెప్పలేదమ్మా. అయినా దానికి మాట్లాడే ఓపిక లేదు. నీలాంటి కోడలు మీద ఇంకేం చెబుతుంది!" అన్నది వాసంతీదేవి.

"అలాంటి వాటికి ఓపిక బాగానే వస్తుంది

రెండి. మంచంలోపడి మమ్మల్ని పీక్కుతింటున్నా, ఇంకా నేను కాబట్టి నానాచాకిరీ చేస్తున్నాను. అదీ కాకుండా ఇలా వచ్చిన అడ్డమైన వాళ్ళచేతా చెప్పించుకోవాల్సి వస్తోంది,'' అంది అక్కసుగా.

''ఇప్పుడు నేను నిన్ను ఏం అనలేదుకదమ్మా.'' అన్నది వాసంతీదేవి బెదురుగా.

''అలా అనక ఇంకా ఏంఅంటారు. పదేళ్ళుగా ఈ ముసలావిడతో నరకం అనుభవిస్తున్నా, అయినా మమ్మల్ని పీక్కుతింటానికి కాకపోతే ఈవిడగారు బ్రతికి ఎవరిని ఉద్ధరించాలి?'' అంటూ గొణుక్కుంటూ లోపలికి వెళ్ళిపోయింది రమ.

అవాక్కయి పోయింది వాసంతీదేవి.

ఎలాంటి కమల ఎలాంటి హీన స్థితిలో పడింది? తనతోపాటు చదువుకునే రోజుల్లో ఎలా ఉండేది? ఆ ఉత్సాహం, ఆనందం మనిషిలో ఇప్పుడు మచ్చుకి కూడా లేవు. జీవితం మనిషి మీద ఎంత దెబ్బతీస్తుంది? తనూ కమలా సమవయస్కులు. అయినా ఇద్దరి మధ్యా ఎంత తేడా? కమల కోడలి చేతిలో ఎన్ని బాధలు పడుతోందో? బాధలు మనిషిని మరీ కుంగదీస్తాయి. కమల పరిస్థితీ అలాంటిదే ఇంకా ఎన్ని బాధలు పడాలో? గుక్కెడు నీళ్ళు ఇవ్వటానికే అలా ఈసడించిన మనిషి తిండి మాత్రం ఏం పెడుతుంది? ఆలోచిస్తున్న కొద్దీ వాసంతీదేవికి గుండె తరుక్కుపోయింది.

సుమారు ఒంటిగంట ప్రాంతంలో కమల కొడుకు పొలంనుంచి వచ్చాడు.

''అదిగో ఎవరో వచ్చిందిగా, మీ అమ్మ ఫ్రెండట. మనం ఏదో ఆరళ్ళు పెట్టి చంపుతున్నామని కాబోలు చెప్పి ఒకటే ఏడుపు మీ అమ్మ,'' అని బిగ్గరగా భర్తతో అత్తగారిని గురించి చెబుతున్న రమాదేవి గొంతు వినిపించింది వాసంతీదేవికి.

రాజారావు బయటికి వచ్చి వరండా చివరగా వచ్చాడు. కమల సుపుత్రుడిని చూడగానే వాసంతీ దేవికి కోపం వచ్చినా తమాయించుకుంది.

''చూడు బాబూ, నేను మీ అమ్మ చిన్ననాటి స్నేహితురాలిని. నీకు తెలియదులే! ఏమిటీ మీ అమ్మనిలా బయట పడేశావు ఇంకా ఊపిరి ఉండగా?'' అన్నది.

''ఆవిడగారు చెప్పి అనిపిస్తోందండీ మనల్నిలా'' అన్నది రమాదేవి.

''చూడు నాయనా! నీ పేరేమిటో నాకు తెలియదు, మీ అమ్మ పరిస్థితి చాలా ఘోరంగా

# వైద్య సలహాలు

కె. వి.

నాకు వివాహమై నాలుగు సంవత్సరాలైంది. సంవత్సరం క్రితం గర్భ సంచికి ప్రక్కన పుండు ఏర్పడితే ఆపరేషన్ చేసి ట్యూబ్ అమర్చారు. ఇప్పుడు రెండు నెలలుగా బహిష్టు ఏర్పడడానికి రెండు రోజుల ముందు కడుపునొప్పి ప్రారంభమై ఆ తర్వాత మూడు రోజుల వరకు వుంటున్నది. ఆ సమయంలో రక్తస్రావం కూడా అధికంగా వుంటోంది. ఇది నయమవడానికి మార్గం చెప్పండి.

గర్భసంచి పరీక్షించనిదే ఏ విషయమూ చెప్పడం కష్టం. మీ ఊళ్ళో గైనకాలజిస్ట్‌ని సంప్రతించండి. మళ్ళీ పుండు ఏర్పడి వుండవచ్చును. లేదా వాపు వున్నా కూడా కడుపు నొప్పి, రక్తస్రావం ఏర్పడతాయి. రక్తస్రావం అధికంగా వుంటే డాక్టర్ చేత గర్భసంచి శుభ్రం (డిఅండ్‌సి) చేయించుకుని చికిత్స చేయించుకోండి. మీరు తక్షణం గైనకాలజిస్ట్‌ని సంప్రతించడం మంచిది.

ఆర్. వి. కె.

నా కుమార్తె బి. ఎస్సీ. రెండవ సంవత్సరం చదువుతున్నది. ఒక రోజు ప్రాక్టికల్ క్లాసులో వున్నట్టుండి కళ్ళుతిరిగి క్రింద పడిపోయింది. ఆ తరువాత జ్వరం వచ్చింది డాక్టర్‌కి చూపించాం. మందు ఇచ్చారు కాని మూడోరోజు సాయంత్రానికి జ్వరం అధికమై మా అమ్మాయి ఈలోకం విడిచి వెళ్ళిపోయింది. మా అమ్మాయికి వచ్చింది బ్రెయిన్ ఫీవర్ అని డాక్టర్ చెప్పారు. ఈ జబ్బు 18 సంవత్సరాల వారికి కూడా వస్తుందా?

బ్రెయిన్ ఫీవర్ ఏ వయసులోని వారికైనా రావచ్చును. అయితే సాధారణంగా చిన్నపిల్లలకే వస్తుంది. మీ కుమార్తెకు వచ్చింది వైరస్ ఎన్సెఫిలిటీస్ అనే తీవ్రమైన జ్వరం అయి వుండవచ్చును.

ఎమ్. ఎన్.

నా వయసు 26 సంవత్సరాలు. నా తల వెనుక భాగంలో పదిపైసల నాణెం అంతమేర గుండ్రంగా బట్టతలవలె ఏర్పడింది. అక్కడ తిరిగి జుట్టు వస్తుందా? అందుకు ఏం చెయ్యాలి?

ఒక్క ప్రదేశంలోనే బట్టతలవలె ఏర్పతున్నదంటే అది చర్మ సంబంధమైన జబ్బు అయి వుండవచ్చును. పేనుకొరుకుడు వల్ల కూడా ఈ విధంగా అవుతుంది. చర్మ వైద్యుల వద్ద చూపించుకుని అందుకు తగ్గ మందు తీసుకోండి. నిర్లక్ష్యం చేస్తే ఆ 'బట్టతల' విస్తృతం అయ్యే ప్రమాదం వుంది. అయితే అందుకు తగ్గ ఆయింట్‌మెంట్ ఉపయోగిస్తే జుట్టు ఆ ప్రదేశంలో తప్పకుండా వస్తుంది. శరీర తత్వాన్నిబట్టి, చర్మవ్యాధిని బట్టి చర్మ వైద్యులు ఏ మందు వాడాలో చెబుతారు.

బి. జె. బి.

నా వయసు 17 సంవత్సరాలు. నేను చాలా లావుగా వుంటాను. నా పొత్తికడుపు ఉబ్బెత్తుగా వుంది. నేను ఎక్కువగా తీపి, నూనె పదార్థాలు తీసుకుంటాను. సన్నగా అవడానికి నేనేం చెయ్యాలి?

మీ ప్రశ్నలోనే సమాధానం వున్నది. తీపి పదార్థాలు తగ్గించండి. ఆహారంలో దుంపకూరలు వంటివి చేర్చకండి. రోజూ ఉదయం వ్యాయామం చేయడం, వీలైతే ఉదయం గానీ సాయంకాల సమయాలలోగానీ కొంతదూరం నడవటం వంటివి చెయ్యండి. ఈ వ్యాయామాలు కూడా చాలా సులభం. నిటారుగా నిల్చుని చేతులు ముందుకు చాచి ఆ తర్వాత మునివేళ్ళతో పాదాలను తాకడానికి ప్రయత్నించండి. ఈ విధంగా రోజూ కనీసం పది పదిహేనుసార్లు చెయ్యాలి. పొత్తికడుపు ఎత్తుగా వుండడాన్ని ఇది తగ్గిస్తుంది. స్కిప్పింగ్ చేస్తే కూడా లావు తగ్గడానికి అవకాశం వుంది. అంతేగానీ సన్నబడడానికి మందులు అవీ తీసుకోనవసరం లేదు. మంచివి కావు కూడా. మీరు వుంటున్నది మహాపట్టణంలోనే కాబట్టి సౌందర్యశాలలకు వెళ్ళినా వారు మరి కొన్ని సూచనలు చెబుతారు. □

ఉంది. నీకు తెలియదుగానీ మా ఊరి మునసబు గారి కూతురిగా పుట్టి, ఈ ఊరి కరణంగారి కోడలుగామెట్టి, వకీలుగారి భార్యగా జీవితం గడిపిన మనిషికి నువ్వు తల్లిగా ఎంత గౌరవం ఇస్తున్నావు? కొడుకుగా నీ అండన ఆమె ఎంత హీనస్థితిలో ఉందో చూశావా?'' అని అడిగింది వాసంతీదేవి.

''ఇంకా నయం. నా పెళ్ళాం కాబట్టి ఈ మాత్ర మేనా చేస్తోంది. ఇదే మా అన్నయ్యల దగ్గరుంటే ఎప్పుడో పోయేది. అయినా పెద్దతనంలో ఎందు కండీ ఇలా మందాన తీసుకోవడం మమ్మల్ని ఏడిపించటానికి కాకపోతే చాకిరీచేసే ఓపిక మాకు లేదు,'' అన్నాడు అతను నిర్మోహమాటంగా.

''ఆస్తి పంచుకునే హక్కు మాత్రం ఉందా?'' అంది వాసంతీదేవి కోపంగా.


''ఇదిగో ఏమిటమ్మోయ్, వచ్చిన దగ్గరనుంచీ చూస్తున్నాను, ఏదేదో వాగుతున్నావు. అసలు మా ఇంటి విషయాలు నీకెందుకుట? వచ్చినదానివి చూసి చక్కావెళ్ళు,'' అన్నది రమాదేవి.

''చూడు బాబూ! నీ వయసులో ఉన్నపుడు ప్రతి మనిషీ నీలాగే అనుకుంటాడు. తనకు ముసలి తనం రాదనీ, ఎప్పుడూ ఇట్లాగే ఉండిపోతాననీ! ఒక తల్లి పదిమంది పిల్లల్ని తండ్రి లేకపోయినా కడుపున పెట్టుకుని పెంచుతుంది. ఆ పదిమంది పిల్లలే ఒక్క తల్లిని పోషించటానికి వెనకాడతారు. వంతులు వేసుకుంటారు. ప్రతి తల్లీ కొడుకులు కావాలని కలవరిస్తుంది. పుట్టిన బిడ్డల్ని గొప్ప వాళ్ళుగా తీర్చిదిద్దాలని కలలు కంటుంది. చివరికి ఆ తల్లే పిల్లలకు బరువౌతుంది!''

వాసంతీదేవి మాటలు విని, ''ఆ చెప్పటానికేం లెండి. అంతా తప్పించుకున్నా నాకు తప్పటం లేదు. కబుర్లకేం ఎన్నయినా చెప్పచ్చు,'' అన్నాడు కమల కొడుకు నిరసనగా.

''నువ్వు ఎన్ని చెప్పినా ఆవిడ నీకు కన్నతల్లి. ఆమె నీకు భారమా? ఈ వయసులో ఆమెనీ ఆశ్రయంలో ఉండకపోతే మరెక్కడ ఉంటుంది? తల్లిగా ఆమె బాధ్యత నీదికాదా? కమల జీవితం చరమాంకంలోకి ప్రవేశించింది. నిజంగా కన్నతల్లి అని ఏ మాత్రం ప్రేమ ఉన్నా ఆవిడని కనీసం బ్రతికిన ఈ నాలుగు రోజులైనా సుఖపెట్టు. కన్న తల్లి ఋణం తీర్చుకో బాబూ! ఈ పరిస్థితిలో దాన్ని చూడలేకపోతున్నాను,'' అన్నది బాధగా.

''ఏమిటమ్మోయ్, ఇందాకటినుంచీ వింటున్నాం.



నిమ్మరసంలో చాక్‌పీస్ మెత్తగా పొడిగొట్టి కలిపి, ఈ మిశ్రమంతో ఇత్తడి పాత్రలు కడిగితే అవి తళతళలాడుతూ వుంటాయి.

ఏమిటో నీతిబోధలు చేస్తున్నావు. ఈపాటి ధర్మాలు మాకూ తెలుసు. చూడలేకపోతే దగ్గరుండి నువ్వు సేవలు చెయ్యి తెలుస్తుంది.''

''చెప్పటం తేలికేనండీ. మరీ అంత చూడలేని వారు మీరు తీసుకువెళ్ళరాదూ. స్నేహితురాలిని అంటున్నారు కాబట్టి చూసి వెళ్ళండి. లేకపోతే మీతో తీసుకువెళ్ళండి,'' అంటూ లోపలికి వెళ్ళి పోయాడు భార్యతో సహా రాజారావు.

రాజారావు మాటలు విన్నాక అతనిపై చెప్ప లేనంత జుగుప్స కల్గింది వాసంతీదేవికి. 'తల్లిని తనతో తీసుకుపొమ్మంటానికి సిగ్గులేదూ. ఎంత నిర్దయ? మనిషి జీవితంలో ముసలితనం ఇంత హేయమా? నల్గురు పిల్లలున్న కమల స్థితే ఇంత హీనంగా ఉంటే ఒక్క కొడుకున్న తన పరిస్థితి? రేపు కోడలు వస్తే తనగతీ ఇంతేనా? దేశంలో కమల లాంటి తల్లులు ఎంతమందో? బిడ్డలున్న తల్లులస్థితే ఇట్లా ఉంటే పిల్లలు లేని వాళ్ళ సంగతేవిటి? వీరి జీవితాలకు పరిష్కారం ఏమిటి? ఏం చేయాలి? ఏం చేస్తే బావుంటుంది?' ఆలోచిస్తుండగా మనసులో ఏదో మూల దానికి పరిష్కారం కూడా తోచింది వాసంతీదేవికి.

❋

కారు హారన్ విన్పించడంతో ఉలిక్కిపడింది వాసంతీదేవి.

''అమ్మా కారు రిపేరయిపోయింది. చూశావా నీ ఫ్రెండ్‌ని,'' అని కుమార్ అనటంతో తలెత్తి చూసింది.

''కుమార్ ఇలారా,'' అంటూ అతన్ని దగ్గరకి పిలిచి కాసేపు మాట్లాడి ''ఆవిడ కూడా మనతో వస్తోంది,'' అన్నది.

''నువ్వు చెప్పింది నిజమేనమ్మా. కానీ ఆవిడని తీసుకెళ్ళి నువ్వేం సహాయం చెయ్యగలవు? మనం ఫాక్టరీ కట్టించే హడావుడిలో ఉండిపోతాం కదా?'' అన్నాడు.

''కుమార్, నేనా స్థలంలో ఫాక్టరీ కట్టించడం లేదు. నా నిర్ణయం మార్చుకున్నాను.'' అన్నది గంభీరంగా.

''అదేమిటమ్మా స్థలం బాగుందని ఎన్నిక చేసుకున్నాం, అడ్వాన్స్ కూడా ఇచ్చేశాం. అది కాదని ఇప్పుడు ఏం చేస్తాం,'' అన్నాడు తెల్లబోతూ.

''ఆ స్థలంలో కట్టేది ఫాక్టరీ కాదు బాబూ. ఒక హోం. వృద్ధాప్యపుటంచులలో బిడ్డలు అనే ఆధారాలకు దూరం అయి ఎటూ దిక్కులేని తల్లులకి రక్షణ ఇవ్వటమే ఈ హోమ్ యొక్క ముఖ్యాశయం. బిడ్డలు ఉండీ లేక అనాధలైన ఇలాంటి తల్లులు దేశంలో కోకొల్లలు. వీళ్ళందరికీ నా శాయశక్తులా సహాయం చేస్తాను. దాన్ని వాళ్ళ రక్షణకోసం ఉపయోగిస్తాను. ఇవాళ కమల, రేపు నేను, ఎల్లుండి మరెందరో, ఇలాంటి హీనస్థితిలో మిగిలిపోయేవాళ్ళేగా.''

''అమ్మా! అలాంటి స్థితి నీకు ఎన్నటికీ రానీయనమ్మా. నిన్ను నా కంటికి రెప్పలా చూసు కుంటాను,'' అన్నాడు ఆర్తిగా.

''హుం''.........మెల్లగా నవ్వింది వాసంతీదేవి.

''కుమార్, కాలం మనిషిలో ఏ మార్పులు తెస్తుందో ఎవరికి తెలుసు?''

''లేదమ్మా. నీలాంటి తల్లి శిక్షణలో ప్రేమతో పెరిగిన బిడ్డ ఎప్పటికీ నువ్వు గర్వపడేలా ఉంటాడమ్మా!'' అన్నాడు కుమార్.

''బాబూ! ఏ తల్లి అయినా తన బిడ్డను పాలిచ్చే పెంచుతుంది కానీ విషమిచ్చి పెంచదు. మాతృ ప్రేమ ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. కానీ తల్లిపట్ల బిడ్డలప్రేమే మారుతుంది. ప్రతి తల్లీ తన వృద్ధాప్యంలో తన బిడ్డల సన్నిధిలో గడపాలని ఆశిస్తుంది. తన ఆశయసిద్ధికోసమే ఎన్ని అవమానాలైనా సహిస్తుంది,'' అంది వాసంతీదేవి.

''నిజమేనమ్మా. నీ ఆశయం చాలా గొప్పది. బాగా ఆలోచిస్తే నువ్వు చేయబోయే పని చాలా మంచిదిగా తోస్తోంది. మనం అందరికీ కాకపోయినా వీలైనంతమంది తల్లులకు ఆశ్రయం కల్పిద్దాం మన శాయశక్తులా కృషిచేద్దాం మన చేయబోయే మంచి పనికి ఆ భగవంతుడి ఆశీర్వాదం మనకెప్పుడూ ఉంటుంది. పదమ్మా... ఆవిడని తీసుకువద్దాం. మనం స్థాపించబోయే ''మదర్ హోమ్''లో మొదటి తల్లి నీ స్నేహితురాలేనమ్మా!'' అంటూ ముందడుగు వేశాడు కుమార్.

కొడుకును అనుసరించింది వాసంతీదేవి. □